www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
యాదాద్రి భువనగిరి | ఆదివారం 27, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 284 | పేజీలు: 08 | వెల: 5/

## జైపాల్ రెడ్డి చొరవతోనే
# ‘తెలంగాణ’!

- సిద్ధాంత రాజకీయాలు లేవు..
- స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్
- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రధాన కార్యక్రమంలో సీఎం రేవంత్



**హైదరాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):** విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి పని చేశారు.. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ‘జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు’ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశార న్నారు. సీఎం ఇంకా, ఏమన్నారంటే.. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందిం చారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించేవారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో

మిగతా 2లో..



## చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..
# ఇద్దరు ఏపీ ఇంటెలిజెన్స్ డిఎస్పీలు దుర్మరణం

- అడిషనల్ ఎస్పీకి, కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- ముందు వాహనాన్ని తప్పించుకోబోయి అదుపుతప్పి ఎదురుగా వచ్చే లారీని ఢీకొనడంతో ప్రమాదం
- సంఘటన స్థలాన్ని సందర్శించిన రాచకొండ సి.పి.సుధీర్ బాబు

7 లో..

## సీఎం రమేష్, సీఎం రేవంత్
# కలసి వస్తే చర్చకు రె'ఢీ'

- రేవంత్ రెడ్డి బావమరిదికి 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టు
- బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు? 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు
- 10 వేల కోట్లు దోచుకున్న లుచ్చా పనికి సహకరించినందుకు ఒక రోడ్డును క్రియేట్ చేశారు
- 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్.. 1660 కోట్ల కాంట్రాక్ట్
- సీఎం రమేష్ సవాల్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిసవాల్



**హైదరాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లో కాంట్రాక్టులను ఎలా చెరబట్టారన్న అంశంపై తనతో చర్చించేందుకు బీజేపీ ఎంపి సీఎం రమేష్, సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమేనా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. కేటీఆర్ తెరవెనక బాగోతాన్ని బయటపెడ తానన్న సీఎం రమేష్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రతి స్పందించారు.కేటీఆర్ ఏమన్నారంటే.. సీఎం రమేష్ – సీఎం రేవంత్ ఇద్దరూ

మిగతా 2లో..



## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

**అమెరికాతో సంయుక్తంగా తయారీ**

**క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం**

**బెంగలూరు,జులై26 (వార్త వేదిక సూర్య):** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది. ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది.

మిగతా 2లో..




## నేను, పొన్నం కలిసి
# పనిచేస్తాం!

- నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి
- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తా
- హుస్నాబాద్‌లో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం
- టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బండి సంజయ్

**హుస్నాబాద్, జులై26 (వార్త వేదిక సూర్య):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజక వర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవ త్సరంలో అడ్మిషన్లు ప్రారంభ య్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తు న్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్‌ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్‌లో ‘స్టీల్ బ్యాంక్’ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి

మిగతా 2లో..

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి

**అభినందనలు తెలిపిన చంద్రబాబు**



**అమరావతి,జులై 26 (వార్త వేదిక సూర్య):** పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా ఇవాళ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏ పదవి చేపట్టినా హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా అశోక్ గజపతి రాజు వ్యవహారిస్తారని కొనియాడారు. గోవా గవర్నర్‌గా నూతన బాధ్యతలను కూడా అంతే అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ సీఎం చంద్రబాబు శుభాభినందనలు తెలిపారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అశోక్‌గజపతిరాజుతో బాంబే హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, పలువురు ఏపీ మంత్రులు, అశోక్ కుటుంబంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును గోవా సీఎం ప్రమోద్ సావంత్, మంత్రి లోకేష్ సత్కరించారు.




# బనకచర్లను బరాబర్ ఆపుతాం

- బనకచర్ల కుట్రను బయట పెట్టిందే బీఆర్ఎస్
- మోదీ, బాబు, రేవంత్‌రెడ్డితో తెలంగాణపై కుట్రలు చేస్తున్నారు
- రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కు కూడా సోయి లేదు
- రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా ఆ సమావేశానికి ఎట్ల వెళ్తాడు?
- రేవంత్ సంతకం పెట్టితే కేసీఆర్ ఊరుకోడు, రైతులు ఊరుకోరు
- అల్లు అర్జున్, బాలకృష్ణ కూడా జై తెలంగాణ అన్నారు
- కానీ రేవంత్‌రెడ్డి మాత్రం జై తెలంగాణ అని అనడు
- మల్లాపూర్ లో బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సు
- కాళేశ్వరం, బనకచర్ల ప్రాజెక్టులపై మాజీమంత్రి హరీష్‌రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్

**హైదరాబాద్,జులై 26 (వార్త వేదిక సూర్య):** సీఎం రేవంత్‌రెడ్డికి నచ్చని ఒకే ఒక నినాదం జై తెలం గాణ. అల్లు అర్జున్, బాలకృష్ణ కూడా జై తెలంగాణ అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి మాత్రం జై తెలంగాణ అని అనడు. రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకుంటున్నాడు. కేసీఆర్ పేరు లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అంతా రాజీనామా చేశారు. రాజీనామా చేయకుండా పారిపోయింది.

మిగతా 2లో..



# యూరియా ఎక్కడ దాచిపెడుతున్నారు?

- ఏ దళారుల వద్ద నిల్వచేస్తున్నారు?
- రేవంత్ రెడ్డి జిల్లాను గాలికొదిలేశారు
- రాష్ట్రానికి అవసరమైనదానికంటే ఎక్కువగా యూరియా సరఫరా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

**నారాయణపేట, జులై 26 (వార్త వేదిక సూర్య):** జిల్లా ప్రజలతో నాకు మంచి అనుబంధం ఉంది. గతంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు నారాయణపేట ప్రాంతం నుంచి మంచి మద్దతు లభించింది.

మిగతా 2లో..

## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## చిట్యాల హై స్కూల్‌లో మొక్కలు నాటిన జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి

**చిట్యాల, జూలై 26 (వార్త వేదిక సూర్య):** చిట్యాల పట్టణంలో శనివారం రోజున భారత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు 11 సంవత్సరాల మోడీ పాలన సందర్భంగా పూర్తయిన సందర్భంగా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల హైస్కూల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి మరియు నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ గార్లు మాట్లాడుతూ మోడీ గారి యొక్క 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసినట్టు అదేవిధంగా వ్యవసాయ రంగానికి వైద్య రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పేదవారికి పక్కా గృహ నిర్మాణం చేపట్టే విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి గొప్ప ప్రధాని నరేంద్ర మోడీ గారిని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్, , బిజెపి జిల్లా కౌన్సిల్ మె%శీ%బర్ కూరెల్ల శ్రీను, బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను బీజేపీ సీనియర్ నాయకులు పల్లె వెంకన్న గౌడ్, జయ్యారపు రామకృష్ణ,గంజి గోవర్ధన్ బీజేపీ చిట్యాల నాయకులు కన్నెబోయిన మురళి, కంభంపాటి సతీష్,పాలకూరి వెంకటేష్ తీగల శివ, గార్లతో పాటుగా హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి చొరవతోనే 'తెలంగాణ'!

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియా గాంధీ కూడా ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే




తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదు.. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి మేనేజ్మెంట్ పాలిటిక్స్ వచ్చాయి. కార్య కర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోంది. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదకరం. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉంది.

ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదు. అందుకే నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలి. కాగా, ప్రముఖ ఆర్థిక నిపుణుడు, విశ్లేషకుడు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు.

## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి)

నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

# సీఎం రమేష్, సీఎం రేవంత్ కలసి వస్తే చర్చకు రె'ఢీ'

(మొదటి పేజీ తరువాయి)

కలిసి వస్తే.. హెచ్సీయూ? 10000 కోట్ల స్కాం పైనా.. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చ కు సిద్ధం. దేశంలో ఎక్కడా జరగని దిక్కుమాలిన కుమ్మక్కు రాజకీయం తెలంగాణలో జరుగుతున్నది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి ? 1137 కోట్ల అమృత్ కాంట్రాక్టు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం.. దౌర్భాగ్యపు దందా ఇంకోటి ఉంటదా?

సీఎం రేవంత్.. .సీఎం రమేశ్ ఇద్దరి బాగోతం నేను బయట పెట్టడంతో, కుడిదిలో పడిన ఎలుకలా ఇద్దరూ కొట్టుకుంటున్నారు. లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు అట.. దానికి 1660 కోట్ల కాంట్రాక్టు అట. హెచ్సీయూ భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్లు దోచుకున్న.. లుచ్చా పనికి సహకరించినందుకు ఒక రోడ్డును క్రియేట్ చేశారు. నేను ఆనాడు చెప్పింది ఈనాడు రుజువైంది. దొంగతనం బయటపడటంతో.. అటెన్షన్ డైవర్షన్ కు పనికి రాని కథలు చెబుతుండ్రు. రూల్స్ ను బ్రేక్ చేయడం.. కాంట్రాక్టును అడ్డంగా అనుకున్న వాళ్లకు కట్టబెట్టడం నీ దోస్తు రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. నీ దోస్తు 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు



నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్.. 1660 కోట్ల కాంట్రాక్ట్ అని తెలిపోయింది. ఈ కుంభకోణాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసేందుకు, బీజేపీలో విలీనం అనే పనికిరాని, పస లేని చెత్త అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తున్నరు.

తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ. తెలంగాణ ప్రజల కోసం పోరాడే పార్టీ ఇప్పుడే కాదు. ఎప్పటికీ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజలకు తెలుసు. తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఈ పనికి రాని చెత్త అంశాన్ని తెరపైకి తెచ్చి, తెలంగాణ ప్రజలను కన్ ఫ్యూచ్ చేయాలని చూస్తున్నారు.

### బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తామన్న కేటీఆర్!

**- ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు**

ఫ్యూచర్‌సిటీలో నాకు ఏ కాంట్రాక్ట్ రాలేదు.. పెద్ద పెద్ద కంపెనీలు పోటీపడ్డాయి. నిబంధనల ప్రకారం రుత్విక్ కంపెనీకి టెండర్ వచ్చిందని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. వాస్తవాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... ఢిల్లీలో నా ఇంటికి వచ్చింది కేటీఆర్ మర్చిపోయారా? కవిత సహా ఎవరిపైనా విచారణ జరగకుండా చూడాలని అడగలేదా? విచారణ ఆపేస్తే బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తామనలేదా?

టీడీపీలో ఉన్నప్పటి నుంచే రేవంత్‌తో స్నేహం ఉంది. టీవీ9 వేదికగా రేవంత్ కూడా ఇదే చెప్పారు. మీరు రాజకీయంగా ఎదిగాక మనుషులను మర్చిపోయారు. మేము మీలా కాదు.. రాజకీయం వేరు, స్నేహం వేరు. మీ గురించి మీ చెల్లెలే చెప్పారు.. మేం చెప్పేదేముంది? కేటీఆర్ పదేళ్లు చేసినవన్నీ నాకు తెలుసు. మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఏం చేశారో తెలుసు? అన్నీ సీబీఐ, ఈడీకి ఇస్తా.

## యూరియా ఎక్కడ దాచిపెడుతున్నారు?

(మొదటి పేజీ తరువాయి)

అనేక కార్యక్రమాల కోసం ఇక్కడ పర్యటించాను. నారాయణపేట జిల్లా నిర్మాణానికి ముందే అఖిల పక్ష సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాల్లో నేను కూడా పాల్గొన్నాను.

అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. అందులో నారాయణపేట, ములుగు ప్రాంతాలను జిల్లాలుగా ఏర్పాటు చేయాలని కోరాం. శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగి, నారాయణపేట, ములుగు ప్రజల ఆకాంక్షల మేరకు ఈ రెండు ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశాను. ఆపై అవి జిల్లాలుగా ప్రకటించారు.

కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తవ్వాలని కౌన్సిల్‌లో మాట్లాడాను. ప్రజా ఉద్యమాల్లో కూడా పాల్గొన్నాను. నారాయణపేట జిల్లాను ఆనుకుని ఉన్న కొడంగల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వస్థలం. ఈ నియోజకవర్గానికి వేలకోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచాయి. ఇప్పటివరకు ఎన్ని కోట్ల నిధులు ఖర్చు చేశారో వెల్లడించాలి. GO69 తీసుకురావడానికి ఈ జిల్లా ముఖ్య నేతలు ఎంతో పోరాడారు. మహబూబ్‌నగర్ తన సొంత జిల్లా అని చెబుతూ, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. కానీ 19 నెలల పాలనలో ఎంత బడ్జెట్ కేటాయించారో చెప్పాలి. రేవంత్ రెడ్డి ఈ జిల్లాను, తన సొంత నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసి ప్రజాసమస్యలను గాలికొదిలేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం మార్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే. యూరియా కొరత ఉందని, కేంద్ర ప్రభుత్వం యూరియా ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేంద్రం రాష్ట్రానికి అవసరమైనదానికంటే ఎక్కువగా యూరియా సరఫరా చేసింది.

రాష్ట్రానికి అవసరమైన యూరియా: 9.5 లక్షల మెట్రిక్ టన్నులు. కేంద్రం పంపిన యూరియా 12.02 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొంతమంది దళారులు యూరియాను దాచిపెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. అయినప్పటికీ కేంద్రం ఇచ్చిన యూరియాఎక్కడ దాచిపెడుతున్నారు? ఏ దళారుల వద్ద నిల్వచేస్తున్నారు? ఫెర్టిలైజర్ షాపుల నుంచి దళారులు మార్కెట్‌కి రాకుండా అడ్డుకుంటున్నారు. ఈ ప్రభుత్వం రైతులకు, యువతకు, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తోంది. ఇది BCల పట్ల కూడా వ్యతిరేక దృక్పథం కలిగిన ప్రభుత్వం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే. అందులో మతపరంగా 10 శాతం రిజర్వేషన్లు కలుపాలనుకోవడం సరైంది కాదు. చేనేతకు పేరు నారాయణపేట. అలాంటి ప్రాంతంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు జడ్పీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుంది.

ప్రజలు మార్పు కోరుతున్నారు. బీజేపీపై విశ్వాసం చూపుతున్నారు. ప్రజలు బీఆర్ఎస్ అవినీతి పాలనను చూశారు. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాల పాలనను చూశారు. ఇప్పుడు ప్రజలు బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలి. మనమంతా కట్టుగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయం. రాబోయే రోజుల్లో వికసిత్ తెలంగాణగా మారాలంటే బిజెపి విజయం సాధించాలి.

## నేను, పొన్నం కలిసి పనిచేస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్ఫూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్‌తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి క్రుషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందు కోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తా.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి"అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది




విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాఖీ కట్టారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటే....

ఈ సైకిల్ "మోదీ గిఫ్ట్". ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోదీ సూచన చేసిన మేరకు, వారి స్ఫూర్తితోనే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. నాకు పిల్లలకు సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలున్నాయి.

విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఈ సందర్భంగా అందరికీ చెబుతున్నా. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి. ఇకపై వచ్చే ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తా. నేను ఎంపీగా ఉన్నంత కాలం టెన్త్ చదువుకునే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా.

స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో 'స్టీల్ బ్యాంక్" ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మొన్న ఢిల్లీకి మంత్రి పొన్నం నా వద్దకు వచ్చి నవోదయ స్కూల్ ను మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ స్కూల్ మంజూరు చేస్తాం. అట్లాగే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం.

సిద్దిపేట కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఏమన్నారంటే.....

పిల్లలు తెల్ల పేపర్ లాంటి వాళ్లు. రాగద్వేషాలుండవ్. అట్లాంటి వాళ్లకు మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారు. అట్లాంటి విద్యార్థులను ఉన్నత ఆశయాలు నెరవేర్చుకునే దిశగా తీర్చిదిద్దాలి. పెద్దలపట్ల గౌరవభావాన్ని పెంపొందించాలి. పాజిటివ్ మైండ్ తో మెలిగేలా చేయాలి. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎక్కువ ఆశలు పెట్టుకోవద్దు. వాళ్లు ఉన్నతంగా ఎదిగేందుకు, వాళ్లు ఏ రంగాన్ని ఎంచుకుంటే ఆ రంగంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నా.

## బనకచర్లను బరాబర్ ఆపుతాం

మొదటి పేజీ తరువాయి..

బీజేపీ కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరే. రేవంత్‌రెడ్డి రాజీనామాను జిరాక్స్ పేపర్ మీద ఇచ్చాడు.

తెలంగాణ తల్లిని మార్చారు, తెలంగాణ లోగోలో కాకతీయ తోరణం తీసేస్తానంటాడు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయడు. కేసీఆర్ నాయకత్వంలోని మలి దశ ఉద్యమానికి ఊతం ఇచ్చింది. యూనివర్సిటీల్లోని విద్యార్థులే. గతంలో అన్ని పథకాల్లో స్కాంలు జరగాయని కేసీఆర్‌కు అధికారులు చెప్పారు. కానీ కేసీఆర్ తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత నాపై ఉంది. కాంగ్రెస్ నేతలపై పగబట్టుడు, లోపల వేయడం నా పని కాదని చెప్పారు

తెలంగాణ అభివృద్దే నా ధ్యేయమని కేసీఆర్ చెప్పారు

నియామకాల్లో లోకల్ రిజర్వేజన్లను కేసీఆర్ తెచ్చారు. కేసీఆర్ రెండేళ్లు పోరాడి ప్రధాని, రాష్ట్రపతిని ఒప్పించి.. 95 శాతం నియామకాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించేలా చేశారు.

రేవంత్ పాలనలో నిధులు ఢిల్లీకి.. నిధులు ఏపీకి వెళ్తున్నాయి. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో తెలంగాణపై కుట్రలు చేస్తున్నారు. ఆ కుట్రలను బద్దలు కొట్టాల్సిన బాధ్యత మనం దరిపై ఉంది. ప్రాంతేతరుడు చంద్రబాబు.. ప్రాంతంవాడు రేవంత్‌రెడ్డి. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలి.

### గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం.

గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో అవగాహన కల్పించారు. పోతిరెడ్డిపాడు వెనక క్రాస్ రెగ్యులేటరే బనకచర్ల..

బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల

గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుంది. నదీ పరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యు నల్ కేటాయిస్తుంది. ట్రిబ్యునల్ ఒక్కసారి నీటి కేటాయింపులు చేస్తే..

సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదు. తెలంగాణ గోదావరిలో 968 టీఎంసీలకు ప్రాజెక్టులు రూపకల్పన చేశారు. నికర జలాల మీద ఆధారపడే ప్రాజెక్టులు కడతారు. తెలంగాణ వాటా ఎంత, ఏపీ వాటా ఎంతో తేలినంకనే ఏపీ ప్రాజెక్టులు కట్టాలి. కానీ కేంద్ర తన చేతుల్లో ఉందని బుల్డోజ్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణానికి చంద్రబాబు కుట్ర.

200 గోదావరి జలాలను రాయలసీమకు తరలించేదే బనకచర్ల వరద జలాలతోనే బనకచర్ల కడుతున్నామని చంద్రబాబు అంటున్నాడు. నికర జలాలే ఇంకా లెక్క తేలలేదు, వరద జలాలు ఎక్కడివి?

2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని బాబు లేఖ రాసిండు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నాడు.

పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టలను కూడా ఆపాలని బాబు లేఖ రాసిండు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటున్నాడు.

నేను ఎప్పుడు తెలంగాణ ప్రాజెక్టు అడ్డుకోలేదని చెబుతున్నాడు.

చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదు.

అడ గాలిగా? రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఊరుకుంటదా? నీళ్ల కోసం మరోసారి ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుంది.మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయి.

రేవంత్‌రెడ్డి సంతకం పెట్టితే కేసీఆర్ ఊరుకోడు, రైతులు ఊరుకోరు. 157 టీఎంసీలు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ఎందుకు అడుగడు? భవిష్యత్‌లో రోజుకు 3 టీఎంసీలు తీసుకెళ్లే కుట్ర చేస్తున్నారు. కేంద్రానికి ఇచ్చిన డీపీఆర్‌లోనే చెప్పారు. బనకచర్ల కుట్రను బయట పెట్టిందే బీఆర్ఎస్.

రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కు కూడా సోయి లేదు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు మాట్లాడటం లేదు?




గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్‌కు జీఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేదు. ఢిల్లీ మా చేతిలో ఉందని రాత్రికి రాత్రి డీపీఆర్ పంపి ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నారు. 200 టీఎంసీలను హక్కుగా మార్చుకునే కుట్ర ఉంది. ఇప్పటికే ప్రాజెక్ట్ కట్టినం, ప్రజలు వాడుకుంటున్నారు, ప్రజాధనం వృథా అని.. రైపేరియం రైట్స్ ద్వారా మాకు హక్కు కల్పించాలని కోరుతారు.

అందుకే పథకం ప్రకారం ఏపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసర ఉంది

తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను వెనక్కి తీసుకోవాలి. వరద జలాలు అంటున్నాడు, లెక్క తేలకుండా ఎట్ల తీసుకెళ్తావు? నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావు. ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటున్నాడు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.

చంద్రబాబు చెప్పేది 200 టీఎంసీలు, కానీ 400 టీఎంసీలకు కుట్ర చేస్తున్నారు తెలంగాణ లెక్క తేలకుండా ఎట్ల కడుతావని రేవంత్ పోలవరం బనకచర్లపై సమావేశంలో చర్చించామని.. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పాడు. కానీ రేవంత్‌రెడ్డేమో బనకచర్లపై చర్చే జరగలేదని చెప్పాడు. ఎజెండా నెంబర్ వన్‌లో బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అని ఉంది. ఆలిండియా రేడియోలో కూడా.. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై కమిటీ వేశారని చెప్పారు

జీఆర్ఎంబీ, సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ.. మినిస్ట్రి ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ కూడా బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఒప్పుకోలేదు

కేంద్ర ప్రభుత్వ సంస్థలే బనకచర్లను వ్యతిరేకించాయి. రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా ఆ సమావేశానికి ఎట్ల వెళ్తాడు? కేంద్రం ఎట్ల బనకచర్లపై సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది? ఇది చంద్రబాబు కుట్ర, రేవంత్‌రెడ్డి పావుగా మారిండు. నీళ్లు లేవు, కేటాయింపులు లేవని కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఒప్పుకోలేదు.బనకచర్లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని చెప్పినం ఢిల్లీకి అఖిలపక్షానికి తీసుకెళ్తే మోదీకి చెప్తామని అడిగినం. మన మీద ఉద్యమ కేసులు ఉన్నాయి. రేవంత్‌రెడ్డిపై సూట్ కేసుల కేసు ఉన్నది.



## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో సీఎంపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా, రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీస్ అధికారులు భారత దండన శాస్త్రంలోని సెక్షన్లు 356(2), 353(%దీ%), 352 కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎవరైనా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం అసహ్యకరం. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే మేము ఈ ఫిర్యాదు చేశాం.అని చెప్పారు.

### ఆదివారం ఉదయం 11 గంటలకు
## మాన్ కి బాత్ కార్యక్రమం
### ప్రతి కార్యకర్త తప్పనిసరిగా వినాలి: గోద పాండు యాదవ్

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 26 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్-1 బీజేపీ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఒక ప్రకటనలో



పేర్కొంటూ, ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారం కానున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "మాన్ కి బాత్" కార్యక్రమాన్ని ప్రతి బీజేపీ కార్యకర్త తప్పనిసరిగా టెలివిజన్ ద్వారా వీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా గోద పాండు యాదవ్ మాట్లాడుతూ,మన ప్రధాని ప్రతి నెలా జాతిని ఉద్దేశించి చేసే "మాన్ కి బాత్' ప్రసంగం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోంది. దేశ అభివృద్ధి, సామాజిక సమస్యలు, యువత పాత్ర, స్వచ్ఛత వంటి అనేక విషయాలపై ఆయన విలువైన సందేశం అందిస్తున్నారు. అందుకే ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని దృష్టిగా చూసి, అందులోని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలిపారు.

## తుపాకుల భాజన్నను సన్మానించిన జాతీయ బీసీ నాయకులు

**కోరుట్ల, జులై 26 (వార్తా వేదిక సూర్య):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ ఆధ్వర్యంలో బీసీ నాయకులు కోరుట్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుపాకుల భాజన్న ను ఇటీవల కోరుట్ల పట్టణ ముదిరాజ్ సంఘంలో అధ్యక్షులుగా



ఎన్నుకోబడినారు. కావున వీరిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలే అజయ్, ఉపాధ్యక్షులు బాలే మహేష్, వెంకటరెడ్డి భార్గవ్, జిల్లా మమత, క్యాతం విజయ, జిందం ప్రతాప్, గోనే సురేష్, సంఘ ప్రధాన కార్యదర్శి పాతర్ల సురేష్, క్యాషియర్ గుండవెని గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ సతీమణికి ఘన నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, జూలై 26(వార్త వేదిక సూర్య):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పిసిసి అధ్యక్షుడుమాజీ మంత్రి మెన్నేని సత్యనారాయణ రావు సతీమణి శ్రీమతిసుగుణ ఇటీవల మృతిచెందగా శని వారం రోజున హైదరాబాదులో నిర్వహించిన ద్వాదశదినకర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవిసి ఘన నివాళులు అర్పించారు ఎమ్మెస్సార్ కుమారుడు రంగారావు తదితర కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
### మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల, జూలై 26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ వర్షాకాలం దృష్ట్యా పలువార్డులలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు, రిపేరు చేసుకొనవలసినదిగా లేదా కూల్చి వేసుకోవా లని తెలిపారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టము జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయవలసిందిగా రిపేరు చేసుకొనవలసినదిగా లేదా కూల్చి వేసుకోవాలని నోటీసులు జరిచేయనైనది కావున ఈ విషయం కోరుట్ల పట్టణ ప్రజలు సహకరించాలని ప్రకటనలో పేర్కొన్నారు.



# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్



**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 26(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం మహిళా స్వయంసహాయ సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌ను వారు సందర్శించి, వారి ఉత్పత్తులను పరిశీలించారు. మహిళల ఆత్మనిర్భరతకు మద్దతుగా ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా వారు అభివృద్ధి సాధించాలనన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది. ప్రభుత్వం వడ్డీలేని రుణాల రూపంలో మహిళా స్వయంసహాయ సంఘాలకు అందిస్తున్న మద్దతు ద్వారా వారు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటు న్నారు. చిన్న వ్యాపారాలు, హోమ్ ఫుడ్ స్టాల్స్, హస్తకళ ఉత్పత్తుల వంటి రంగాల్లో మహిళలు ముందుకు రావడం ఆశాజనకమైన పరిణామం. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సుస్థిరంగా మారాలి అని అన్నారు. అలాగే, స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఇతరులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

# త్రిశక్తి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన

**కోరుట్ల, జులై 26 (వార్తా వేదిక సూర్య):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణ మాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే.

అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణ మాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైనమాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని



పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం రూ.5.50 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

### ప్రభుత్వం తోడుగా ఉంది - చిరు వ్యాపారుల అభివృద్ధికి పునాదులు : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 26 (వార్తా వేదిక సూర్య):** 100 రోజుల ప్రణాళిక-ఒక్క మార్పు అభివృద్ధికి మలుపులు కార్యక్రమం కింద శనివారం ఉదయం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో మహిళ సంఘాలకు సంబంధించిన విస్తృత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ. 5.50 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులు మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీధివిక్రేతలు మరియు చిరు వ్యాపారులు తమ జీవితాల్లో స్థిరత్వాన్ని సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి అవసరమైన ఆర్థిక సహాయం ప్రభుత్వంతో పాటు బ్యాంకుల ద్వారా అందించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అంతేకాక, మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన స్వయం



ఉత్పత్తుల ప్రదర్శన, తినుబండారాల స్టాల్‌లు సందర్శించిన ఎమ్మెల్యే ఆరోగ్యవంతమైన ఆర్గానిక్ ఆహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి. శ్రీధర్, కమీషనర్ బి. శరత్ చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాందాస్, ఎఎంసీ డి.



చంద్రశేఖర్ రెడ్డి, పీడీ మెప్మా జి. వెంకట నారాయణ, మేనేజర్ టీ. పర్వతాలు, టీఎంసీ ఎస్. శ్రీలత, మునిసిపల్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

### - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**కోరుట్ల, జులై 26 (వార్తా వేదిక సూర్య):**

లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచారాలకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.

శనివారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భరోసా సెంటర్ యొక్క పని తీరు బాధిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి

తెలుసుకున్నారు. పోక్సో, అత్యాచారా కేసులలో బాధితులను



హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం చూపే దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్య లున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.

భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారుల కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ.శరత్

**సంగారెడ్డి,జూలై 26(వార్త వేదిక సూర్య):** భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ .శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తోకలిసి జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జిల్లా అంతట ఒకే విధమైన వర్షపాతం నమోదయ్యేదని, కానీ వాతావరణ సమతుల్యత కారణంగా ప్రస్తుతం ఒకే చోట భారీ వర్షాలు పడుతూ ,మరోచోట కనీస వర్ష పాతం కూడా నమోదు కావడం లేదని భారీ వర్షాల కారణంగా తక్కువ సమయంలోనే వాగులు వంకలకు భారీ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. అలాంటి సమయాలలో అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టడానికి అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ , కమాండ్ కంట్రోల్ రూమ్ ల తో అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు . మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో మడ్ హౌస్‌లు (చెక్క మరియు గోడ మట్టితో నిర్మించిన నివాసాలు) ప్రమాదకర స్థితికి చేరుకుంటాయి, అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు.

భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే అధికారులు ముందుగానే గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో ఫిల్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టా



లన్నారు. జిల్లాలో నారింజవాగు, మొగుడంపల్లి వాగు, సంగారెడ్డి ఐఐటి సమీపంలోని నక్క వాగు,నారాయణఖేడ్ ప్రాంతంలో నల్లవాగు ప్రాంతాలలో,సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్నగర్ చెరువు పై భాగంలోని వరద కాలువలు ఇండ్లలోకి చేరే ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

నారాయణఖేడ్ ప్రాంత గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని, శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని, సరిపడా మెడిసిన్ ముందుగా సిద్ధం చేసుకోవాలని ఏఎన్ఎం ఆశ వర్కర్లను ఏర్పాటుచేసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎం ఆశ వర్కర్లతో గ్రామాలలో అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలను వేగవంతం కోసం ప్రభుత్వం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులను నియమించిందని ఆయన తెలిపారు. గతంలో ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు తమ లక్ష్యాలను చేరుకునేలా లక్ష్యసాధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలను సమీక్షించారు , వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. వసతి గృహాల వంట మనుషులకు అవగాహన శిక్షణ ఇవ్వాలని సూచించారు .యూరియా ఫెర్టిలైజర్ షాపులు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు పాఠశాలలను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత గల బియ్యం వసతి గృహాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువుల దుకాణాలలో పరిశ్రమలలో తనిఖీలు చేస్తూ యూరియా పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మల, గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ, జులై 26 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పులుగం వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 5 వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ పాల్లోజు రాజయ్య, నాయకులు గోదా అచ్చయ్య, కాటం గణేష్, దేవరపల్లి భూపాల్ రెడ్డి, నారీ రమేష్, రాపోలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**వలిగొండ, జులై 26 (వార్తా వేదిక సూర్య):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని, నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో



ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అన్నారు. స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు పిట్టల యాదమ్మ కు 40 వేల రూపాయల, మన్యం శంకరయ్యకు 12 వేల రూపాయల చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి దేవాలయ ధర్మకర్త బండి రవికుమార్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, ఓరుగంటి రామచంద్రం, మర్రి నాగరాజు, నిమ్మల రవి, జినుకల చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకి మెరుగైన సేవలు అందించాలి

**- సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ జి.సబిత**

**యాదాద్రి భువనగిరి, జులై 26(వార్త వేదిక సూర్య):** మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమారం లో గల సాధన మానసికల వికలాంగుల ఆశ్రమం ను




రామన్నపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వికలాంగులకు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతులు, వారికి అందించే సేవలు, సదుపాయాలపై ఆరా తీసి పరిశీలించి, వారికి నాణ్యతతో కూడిన భోజనం అందించాలని తెలిపారు. అనంతరం అక్కడ రిజిస్టర్లు, డాక్యుమెంట్లు పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఆశ్రమ ఇంచార్జ్ లు మీనాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దటూరు వాసికి డాక్టరేట్ ప్రదానం



**వలిగొండ, జులై 26 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ప్రొద్దటూరు గ్రామానికి చెందిన సిద్దగాని సరిత మహాత్మ గాంధీ యూనివర్సిటీలో శ్రామిక స్త్రీ జీవన చిత్రణ అనే అంశం పై పి హెచ్ డి పూర్తిచేయడంతో ఉస్మానియా విశ్వ విద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ సాధించిన సరితను పలువురు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**వలిగొండ, జులై 26 (వార్తా వేదిక సూర్య):** పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణి చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (పంచాయతీ రాజ్) భాస్కర్ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం చేయొద్దని, త్వరిత గతిన పూర్తి



చేయించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయనను పంచాయతీ కార్యదర్శి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**మోటకొండూర్ మండల బిజెపి అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి**

**మోట కొండూరు, జులై 26(వార్త వేదిక సూర్య):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని మోటకొండూర్ మండల బిజెపి అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి అన్నారు.

శనివారం ఆయన మోటకొండూర్ మండల కేంద్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావాహులు రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ మండల నాయకులు బందరపు లింగస్వామి ఎన్నికల మార్గదర్శనం చేసి మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అన్ని ఎంపీటీసీలు, జడ్పీటీసీ గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పిసరి తిరుమల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, జిల్లా sc మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ, కోశాధికారి సుల్తాన్ మహేందర్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్కామోజు మహేష్, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు బోడ హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు పల్ల జితేందర్ రెడ్డి, రేగు మల్లేష్, అలేటి నాగరాజు, బాల్ద నర్సింహా, బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, రేగు నాగరాజు, జీవికలపల్లి శ్రీను, పైళ్ల వెంకట్ రెడ్డి, గాజుల బంగారి, మల్లం కృష్ణ, సోపర్రి సాయి కుమార్, చిన్నం రమేష్, పూర్మా తిరుమలేష్, గావల గణేష్, నుచు క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు కొత్తపేట స్వామి, చాడ కొండల్ రెడ్డి, రేగు శ్రీశైలం, పిసరి వెంకట్ రెడ్డి,గుత్తా నిశాంత్ రెడ్డి,శనిగరం ప్రదీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరు రజక సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**వలిగొండ, జులై 26 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామంలో రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సభ్యులు బాసాని సాయిలు, ఓరుగంటి రాజు, వెలిమినేటి బాలరాజు, వెలిమినేటి శ్రీనివాస్, వెలిమినేటి నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సమావేశంలో రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా ఎలిమినేటి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎలిమినేటి రమేష్, బాసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా ఎలిమినేటి యాదగిరి, ఎలిమినేటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గురునాథ్ పల్లి మల్లేశం, కమిటీ

ఈ కార్యక్రమంలో బాసాని మధుసూదన్, వెలిమినేటి సాయిలు, వెలిమినేటి చెన్నయ్య,,వెలిమినేటి పెద్ద చెన్నయ్య, వెలిమినేటి లచ్చయ్య, వెలిమినేటి అబ్బయ్య, వెలిమినేటి వెంకటేశం, వెలిమినేటి సురేష్ కుమార్, వెలిమినేటి రాము , పైళ్ల సురేష్, వెలిమినేటి రాజు, బాసాని మచ్చేష్, బాసని మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎకో ఫ్రెండ్లీ గణేష్ ఐడల్‌పై విద్యార్థులకు అవగాహన




**యాదగిరిగుట్ట, జులై 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యాదగిరిగుట్టలో శనివారం ఎకో ఫ్రెండ్లీ గణేష్ ఐడల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య హాజరై గణేష్ మట్టి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని గణేష్ విగ్రహాలను ఎకో ఫ్రెండ్లీ గణేష్ విగ్రహాలు అంటారని తెలిపారు. ఇవి సాధారణంగా మట్టి ,సహజ రంగులు, సేంద్రీయ పదార్థాలతో తయారు చేయబడతాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. పర్యావరణానికి హాని కలిగించవని అన్నారు. పర్యావరణ అనుకూల గణేష్ చతుర్థిని జరుపుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంలో సహాయపడవచ్చు అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సబేరా, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి డి.ఎస్.పి.సిద్ధం

**డి.ఎస్.పి రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్**

**రామన్నపేట, జులై 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో శనివారం ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బందెల అశోక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన విధంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రామాల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డ్ మెంబర్లు పోటీ చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ధర్మ సమాజ్ పార్టీ రామన్నపేట ప్రజలందరికీ వారి సమస్యలు తీర్చడానికి వారికీ కావలిసిన విద్య వైద్యం, ఉపాధి కల్పించడానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందని, పార్టీ ఎజెండానే మొదటగా ప్రతి వ్యక్తికి ఉచితంగా విద్య ఉచితంగా వైద్యం మరియు ఉపాధి కల్పించడం అని, అన్ని అవకాశాలను యువతకు ఉపాధి కాల్పిస్తామని తెలియజేశారు. పార్టీ కార్యకర్తలందరు




రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని భవిష్యత్ కార్యాచరనను వివరించారు. యువత ఎక్కువగా పోటీచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బందెల అశోక్, ప్రధాన కార్యదర్శి జినుక గోవర్ధన్, సీనియర్ నాయకులు గాదె రమేష్, ఉపాధ్యక్షులు మేడి మల్లేష్, శ్రీరాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి

**- వైద్యాధికారి హేమంత్ కుమార్**

**మోత్కూరు, జులై 26(వార్త వేదిక సూర్య):** సీజన్ వ్యాధులపై విద్యార్థులు ఎప్పటికప్పుడు చేతులను కడుక్కోవడంతో పాటు పరిశుభ్రతను పాటించాలని పి.హెచ్.సి. వైద్యాధికారి హేమంత్ కుమార్ సూచించారు. శనివారం నాడు సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆధ్వర్యంలో వైద్యా సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. ఆ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శారద, నర్సులు, ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణి

**మోటకొండూర్, జులై 26(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరం అని మోటకొండూరు మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి అన్నారు. ఆయన శనివారం చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యోగక్షేమం వహమ్యహం అనే చారిటీ ట్రస్ట్ హైద్రాబాద్ వారిచే నోట్ బుక్స్ మరియు స్టేషనరి పంపిణీ చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోనీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ ట్రస్ట్ గత 9 సంవత్సరాల నుండి అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యరాజు, రమేష్ లు విద్యార్థులు చేసిన వివిధ కార్యక్రమాలు ,కృత్యాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాడ హెడ్ మాస్టర్ బాలగంగాదర్ రెడ్డి,పాఠశాల ఎఎంసి ఛైర్పర్సన్ నశ్రీన్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మేకల బాలు యాదవ్**



**భువనగిరి, జులై 26(వార్త వేదిక సూర్య):** వర్షాకాలంలో అనేక రకాల వ్యాధులు వస్తాయని వాటీ పట్ల జాగ్రతగా ఉండాలని ములాయం సింగ్ యూత్ బ్రిగేడ్ అద్యక్షులు మేకల బాలు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గుండే ,మూత్రపిండాల సంబధిత, కాళ్ళ నొప్పులు, పిట్సు ఈకాలంలో రోగాలు నీళ్ళతో వస్తాయి, ఫ్లోరైడ్, మరియు సరైన ఆహార జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. నీటి శుద్ధి కేంద్రాలను( ఫిల్టర్లను) సరైన నాణ్యత, పి హెచ్ స్థాయిల లిక్విడ్ విలువలను ఏ పరిమాణంలో ఉపయోగిస్తున్నారో లేదో ఫిల్టర్ నిర్వాహకులను మరియు గ్రామాలలో ఆశ వర్కర్లను ఆరోగ్యంపైన సరైన అవగాహనతో, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ విషయంపైన అధికారులు చర్యలు తీసుకోవాలని (ఇధి చిన్న సమస్యగా కనిపించిన అత్యంత ప్రమాదకరమైన విషయమని గ్రహించాలన్నారు.

## సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంబరాన్నంటిన బోనాల పండుగ ఉత్సవాలు

**ఆత్మకూరు (ఎం),జులై 26: (వార్త వేదిక సూర్య)**

శ్రావణ మాసం సందర్భంగా సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంబరన్నంటిన బోనాల పండుగ ఉత్సవాలు.ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలైన ఎల్లమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి పోచమ్మ తల్లి దేవతలకు బోనాలు



సమర్పించినారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజు వేష ధారణలో చూపరులను ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగుండాలని అన్నారు. అలాగే ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ..బోనాల పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియ చేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాద్యాయులు చెరుకు విష్ణు, యాసిన్,సుధాకర్, లలిత,సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి, ఉపేంద్ర, రేణుక, లావణ్యలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 26/07/2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 28,74,542/-**

**శ్రీ స్వామి వారికి 1080 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 54,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,35,150/- |
| కైంకర్యములు | - | 6,303/- |
| సుప్రభాతం | - | 7,100/- |
| బ్రేక్ దర్శనం | - | 1,53,300/- |
| వ్రతాలు | - | 1,77,000/- |
| వాహన పూజలు | - | 7,900/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 10,750/- |
| పాతగుట్ట | - | 29,300/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,02,500/- |
| యాదఋషి నిలయం | - | 57,020/- |
| సువర్ణ పుష్పార్చన | - | 43,316/- |
| శివాలయం | - | 5,900/- |
| శాశ్వత పూజలు | - | 30,000/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 6,75,780/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 20,165/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| లీజస్ | - | 10,38,358/- |
| ఇతరములు | - | ----- |






# మోత్కూరు - రాజన్నగూడెం అసంపూర్తిగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో వరినాట్లతో నిరసన, రాస్తారోకో

**మోత్కూరు, జూలై 26(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మోత్కూరు -రాజన్నగూడెం ప్రధాన రోడ్డుపై అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని బి.ఆర్.ఎస్. మోత్కూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు వరినాట్లతో నిరసన వ్యక్తం వేసి రాస్తారోకో చేపట్టారు.

ఈ సందర్భంగా పట్టణ బి.ఆర్. ఎస్.అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి లు మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వంలో మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ మంజూరైన రూ.5.80 కోట్లతో ఈ రోడ్డుపై పనులు ప్రారంభమైయ్యాయని, కానీ ప్రభుత్వం మారిన తర్వాత అదే పనిని మళ్ళీ స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని అన్నారు . ఈ శంకుస్థాపన జరిగిన 18 నెలలు గడిచినా రోడ్డుపై గుంతలు మినహా ఏలాంటి పురోగతీ లేదని విమర్శించారు.

రోజూ వందలాది వాహనాలు ఈ దారిలో ప్రయాణిస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా . ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని, లేనియెడల దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య,పట్టణ మాజీ అధ్యక్షుడు మంచె గోవర్ధన్,, యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, చొల్లేటి నరేష్, పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్, నాయకులు నకిరేకంటి శ్రీను, అన్నందాసు విద్యాసాగర్, అమరేందర్, చేతరాశి వెంకన్న, కూరెళ్ల రమేష్, బందేల శ్రీను, మొహమ్మద్ యూసఫ్, అన్నందాసు మత్స్యగిరి, కడియం స్వామి, భాషబోయిన భిక్షం, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరిక్షలు

**మోటకొండూర్, జూలై 26(వార్త వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్, డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే , ఎస్సీ బాయ్స్ హాస్టల్,చందెపల్లిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మహాత్మ జ్యోతి పూలే స్కూలును, ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను విద్యార్థిని విద్యార్థులకు చేస్తున్న పరీక్షలను, శానిటేషన్, కిచెన్ స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. విద్యార్థిని విద్యార్థులను వసతులను ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా మెలగాలని విద్యార్థులను వసతి గృహ అధికారులను కోరారు.డాక్టర్ విజయ్, డాక్టర్ మోజస్, డాక్టర్ హారిక, టీములు హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వసతి గృహాల అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఎవరైనా విద్యార్థులు పరీక్షలు చేయించుకోపోతే, తర్వాత వెంటనే వారికి పరీక్షలు జరిపి మందులు అందజేయాలని జిల్లా ఇమినేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ.. పి హెచ్ సి వైద్యాధికారి,డాక్టర్



విజయను కోరారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఈ ఓ నరసింహ, ఎం.ఎల్.హెచ్.పి పార్వతమ్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసయ్య,



కృష్ణ, వైద్య సిబ్బంది యాకయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభారతి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**మోత్కూరు, జూలై 26(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలో విశిష్ట కార్యకరిష్టంగా సేవలందిస్తున్న ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని శనివారంనాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఆ సంస్థ పూర్వ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడిగా, బోళ్ళ హన్మం త్ బయ్యని ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షుడు ఇండ్ల రాంప్రసాద్ కోశాధికారిగా వారాల యాదగిరి, ప్రచార కార్యదర్శిగా సజ్జనం



మనోహర్ సంయుక్తా కార్యదర్శిగా బయ్యని రాజు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పూర్వ అధ్యక్షులు అరవింద రాయుడు శని వారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన కమిటీకి మాజీ సభ్యులు దేవినేని అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, మొగుళ్లపల్లి సోమయ్య, మనోహరాచారి, టీ.ఉప్పలయ్య తదితరులు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ గతంలో ఏ మాదిరిగా కార్యక్రమాలు చేశారో అదే విధంగా సాహిత్యం, సంస్కృతి, సేవల రంగాల్లో నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ముందుకు సాగేలా కృషి చేస్తామని తెలిపారు.

# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 26(వార్త వేదిక సూర్య):** జూలై 29న వలిగొండలో జరిగే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వచ్చిన బచ్చన గొని గాలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు శుక్రవారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26 న ఏర్పడి దేశ స్వాతంత్ర పోరాటంలోనూ , బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొని . డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభ వలిగొండ మండల కేంద్రంలో



జరుపుకోవడం జరుగుతున్నది ఈ మహాసభలో ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పెండింగ్ ప్రాజెక్టుల సాధన కొరకు మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుంది కనుక సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో నాయకులు కె శ్రీనివాస్ దుబ్బాక భాస్కర్ చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ పల్లె మల్లారెడ్డి పందుల యాదగిరి మాజీ ఎంపిటిసి రుద్ర రాములు భీమనపల్లి గాలయ్య, మోగదాల సత్తయ్య చిలువేరు అంజయ్య గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ఫ్లెక్సీలను చింపేయడం హేయమైన చర్య

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాధం.

**గట్టుప్పల,జూలై 26(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బిఆర్ఎస్ నాయకులు చింపేయడం దుర్మార్గమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాధం విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పైరవీ కారులకు అడ్డాగా మార్చారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అధికారుల వద్దకు వెళ్తున్నమని ప్రజలకు సంక్షేమ పథకాలు రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడాన్ని బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని. అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాధం, మెదుగు బాల్ రెడ్డి ,చేరుపల్లి సతయ్య, నామని బుచ్చయ్య, చేరుపల్లి ఆంజనేయులు,బిమాగాని మల్లేశం,కర్నాటి గణేష్,పగిల్లా ఆంజనేయులు, రావుల పర్వతాలు బండారు అంజయ్య, పగిల్లా యాదయ్య చేరుపల్లి వెంకటేష్, బోడ శంకర్,కొమిరె శ్రీను,వావిల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





# విలేఖరి వీరేశం కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్ల మల్ల కృష్ణారెడ్డి

**నారాయణపురం, జూలై 26(వార్త వేదిక సూర్య):** మండలంలోని ప్రజాజ్యోతి రిపోర్టర్ సిలువేరు వీరేశం గారి తండ్రి చిలువేరు నర్సింహ్మ అనారోగ్యంతో మరణించిన వార్త తెలుసుకొని స్పందిస్తూ కుటుంబాన్ని ఓదార్చారి చిత్రపటానికి పూల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, నాయకులు చిలువేరు నర్సింహ్మ బైకని నరేందర్,అందే నరేష్ యాదవ్, చిలివేరు జున్ను, చెక్క నర్సింహ్మ, హరి కృష్ణ, సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య, వీరేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కుమ్మరి సంఘం భవనాన్ని సందర్శించారు.

# అంతటి వేమన్న గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జులై 26(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రమేష్ గౌడ్ గారి సోదరుడు అంతటి వేమన గౌడ్ దశదినకర్మ శనివారం



బోగారం గ్రామంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వేమన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంతటి పద్మ, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గొరిగే నరసింహ, పున్న వెంకటేశం ,జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,ఎస్కే చాంద్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, నాయకులు ఆవుల నరేందర్, కోనూరు శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజు ,అంతటి మల్లేశం, మేడి కృష్ణ ,కూనూరు గణేష్, కర్రె శీను ,బద్దుల కుమార్, చెరుకు నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# సైన్స్, మూఢనమ్మకాలపై కేజిబివి విద్యార్థులపై అవగాహన...

**మోత్కూరు, జూలై 26(వార్త వేదిక సూర్య):** సైన్స్‌పై కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం నాడు విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ వైఖరులు అలవడేలా మూఢనమ్మకాలను వ్యతిరేకించేలా ప్రతి పనికి కార్యాకారణ సంబంధం గురించి ప్రశ్నించే తత్వం, ఆలోచించే విధానం పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల ముందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదాంరాజు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ మోత్కూరు చాప్టర్ ప్రెసిడెంట్ ఎ .వెంకటాచారి, కార్యదర్శులు ప్రశాంత్, జ్ఞానేశ్వర్‌లతో పాటు కేజీబీవీ ఉపాధ్యాయులు ఎం. సుజాత, జ్ఞానసుందరి పాల్గొన్నారు.

# పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలి

## తపస్ రాష్ట్ర క్రీడా కో - కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్

**మోత్కూరు, జూలై 26(వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులకు 2023 నుండి రావాల్సిన కమీషన్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికను తెప్పించుకొని పి.ఆర్.సి ని వెంటనే అమలు చేయాలని తపస్ రాష్ట్ర క్రీడ కో- కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు అడ్డగూడూరు మండల కేంద్రంలోని జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డి.ఏ.లు పెండింగ్‌లో ఉన్నాయని... ఈ డి .ఏ .లు సకాలంలో రాకపోవడంతో ఉపాధ్యాయులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చర్చించిన పిదప మేరకు కేంద్ర ప్రభుత్వం (సి. జి.హెచ్ ఎస్) మాదిరిగానే అమలు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలం జీతం చెల్లించి, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ అడ్డగూడూరు మండలం అధ్యక్షులు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండెం శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్ టి.యు టి.ఎస్. సభ్యత్వం నమోదు

**మోత్కూరు, జూలై 26(వార్త వేదిక సూర్య):** పి.ఆర్.టి.యు. టి.ఎస్ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శనివారం నాడు మండలంలోని అన్ని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులచే పి.ఆర్. టి.యు మండల శాఖ



ఆధ్వర్యంలో సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా పి.ఆర్. టి.యు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్‌లో ఉన్న 5 డిఏలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, పసునూరు సుధాకర్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరపు వెంకటయ్య, జిల్లా కార్యదర్శి, గంధం శ్రీనివాస రావు , రాష్ట్ర ,జిల్లా నాయకులు బత్తిని రామకృష్ణ, ఏ ఆనంద్ కుమార్, ఈ రాంప్రసాద్, టి.అంజయ్య, పి. రాములు, కె. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జాగ్రత్త పడాలి

## - ఎస్సై జగన్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 26(వార్త వేదిక సూర్య):** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాత గోడలు గాని మట్టి గోడలు గాని తడిచి పోయి కూలిపోయే ప్రమాదం ఉంది అలాంటి ఇళ్ళలో ఉంటున్న వారు ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతాలలో ఉండగలరు మరియు కరెంటు పోల్స్ ను పిల్లలు




పెద్దవాళ్ళు ఎవరు పట్టుకోవద్దు. వాగులు వంకలపై ఎవరు కూడా దాటవద్దు వర్షం వచ్చేటప్పుడు ప్రయాణం చేయడం మెరుపులు పిడుగులతో కూడుకున్న వర్షం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి ఈ వర్షాల వల్ల దోమలు మురికి కాల్వల వెంట ఉండడం ద్వారా మలేరియా కలరా డెంగు వచ్చే అవకాశాలు ఉన్నాయి వీటి వలన వర్షాకాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు.




## నూతన బొంగు చికెన్ బిర్యానీ పాయింట్‌నీ ప్రారంభించిన వడ్త్య రమేష్ నాయక్

**తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ అడ్వేకేట్ - గాజులు ఆంజనేయులు**

దేవరకొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో శుక్రవారం రాత్రి బాబా నూతన బొంగు బిర్యాని పాయింట్ ను బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ మరియు తెలంగాణ ఉద్యమ నేత ప్రముఖ అడ్వేకేట్ గాజులు ఆంజనే యులు గారితో కలిసి నూతన బొంగు బిర్యాని పాయింట్ ప్రారంభించారు అనంతరం బిర్యాని పాయింట్ యజమాని వారిని శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో



నాయకులు ఎస్సీ ఎస్టీ కమి షన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ బి.ఆర్.ఎస్ పార్టి నెరడగొమ్ము మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య ప్రముఖ వ్యాపారి వనం బిక్షమయ్య ఉస్మాన్ రమేష్ .బాబా .తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 13న హైదరాబాదులో యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి

దేవరకొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): దేవరకొండలో పట్టణంలో శనివారం నాడు నాడు విహెచ్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం వికలాంగుల పింఛన్ల వితంతులు ఒంటరి మహిళలు పింఛన్ల పెంపు దళకై హైదరాబాద్‌లో జరిగే ఆగస్టు 13న యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని వారు కోరారు. జరగబోయే అన్ని రకాల చేయూత పెన్షన్ దారుల



యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు గుద్దేటి సైదులు శ్రీరామదాసు వెంకటాచారి గోగి కార్ కిషన్లాల్ పచ్చిపాల కృష్ణయ్య యాదవ్ నేతల అంజయ్య యాదవ్ కేతావత్ రమేష్ నాయక్ మూడవ దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఈవెనింగ్ టు ఆల్

దేవరకొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): శనివారం రోజు మల్లేపల్లి పట్టణ ములో కొండమల్లేపల్లి పోలీసు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలలో సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని స్పెషల్ డ్రైవ్ చేబట్టి



20 టూ వీలర్ వాహనాలను పట్టుకొని అవగాహన కల్పించి ,జరిమానా విధించ నైనది.కావున మండల ప్రజలు ఎవరైనా పైన తెల్పిన విధంగా డ్రైవింగ్ చేస్తే జరిమానా తో పాటు వాహనాలను సీజ్ చేయబడును. అదేవిధంగా డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్,సీటు బెల్ట్ కంపల్సరీగా ధరించవల్సిందిగా కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు వారితోపాటు వాహనదారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కటికనేని లక్ష్మణరావు 81వ జయంతి

దేవరకొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): పెద్ద అదుసర్లపల్లి మండల మాజీ ఎంపీపీ కటికనేని లక్ష్మణరావు 81 వ జయంతిని ఉమ్మడి పెద్ద అడిషన్ల పల్లి మండలంలో గణపురం కోదండపురం అంగడిపేట ఎక్స్ రోడ్ గ్రామాలలో వారి యొక్క జయంతిని ఘనంగా నిర్వహించారు.

జయంతిసందర్భంగా కోదండపురం గణపురం అంగడిపేట గ్రామాలలో జరిగిన



జయంతి వేడుకలలో మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ లక్ష్మణ్ రావు కుమారుడు కటికనేని మాధవరావు భాస్కర రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్యయాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నెర్మటీ సతీష్ రెడ్డి పాండురంగారావు తోటకూరి పరమేష్ యాదవ్ మాజీ ఎంపిటిసి మైనం జానయ్య మాజీ సర్పంచ్ జగన్ నాయక్ కోమండూరి రమణాచార్యులు ఒంటెద్దు అంజిరెడ్డి వెలుగు సైదులు బుర్రి రామలింగం లింగాల లక్ష్మయ్య తోటకూరి వెంకటయ్య కుర్నాల శ్రీనివాస్ పోలే మహేందర్ పోలే సైదులు తదితరులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా నాటకాలు ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- జూలకంటి రంగారెడ్డి**

నల్లగొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, కాలం గడుపుతున్నారని, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని రాష్ట్ర శాసనసభ, మంత్రి వర్గం ఆమోదించి గవర్నర్‌కు పంపారని గుర్తు చేశారు. బిల్లుపై గవర్నర్ సంతకం తర్వాత కేంద్రప్రభుత్వానికి పంపినా చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు రాష్ట్రప్రభుత్వాలు చేసిన బిల్లులను పంపితే వాటిని ఆమోదించకుండా సంవత్సరాల తరబడి సమయం పడుతుందని




విమర్శించారు. ఆయా రాష్ట్రాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని బిల్లులు తయారు చేసి పంపితే ఎందుకు ఆమోదించడంలేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తయి రెండేండ్లు కావస్తున్నా కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం జరిపి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్లి రిప్రెజెంటేషన్ చేయాలని కోరారు. సకాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాంట్ చెల్లించకపోవడం వలన సమస్యలు పేరుక పోయా యని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గ్రామాలు మరియు మురికి కూపాలుగా మారాయని, ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక సంస్థలు పారిశుధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు.సోమవారం నాడు జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, డి.మల్లేషం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీళ, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌ను బలోపేతం చేయాలి**

**న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి**

**కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**

**కాంగ్రెస్ కార్యకర్తలకు లీగల్ సెల్ న్యాయ సహాయం అందించాలి**

**నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**



నల్లగొండ,జూలై 26 (వార్త వేదిక సూర్య): న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు.

అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు తర్వాత కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టులలో పార్టీ పరంగా పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు. పార్టీ కార్యకర్తలు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి న్యాయ సహాయం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.అనంతరం లీగల్ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ను జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# రెండవ పీఆర్సీలో మినిమం వేతనం 26,000 ఇవ్వాలి

నల్లగొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పిఆర్సి ప్రకటించి అందులో మినిమం వేతనం 26,000 నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు నల్గొండ పట్టణం నుండి వెళ్తున్న మున్సిపల్ కార్మికుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండో పిఆర్సి ప్రకటించాలని అందులో చివరి వేతనం 26000 నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.




ఈలోపు ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్న తరహాలో 24,500 రూపాయల వేతనం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు అంతా బడుగు బలహీన దళిత మైనార్టీ వర్గాలకు చెందిన కార్మికులని వారికి సమాజంలో గుర్తింపు పొందే విధంగా తమ కష్టానికి ఫలితమైన కనీస వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ తొలగింపులు అరికట్టాలని, నెలనెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సక్రమంగా అమలు చేయాలని ఇండ్లు లేని మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేతనాలు నిర్ణయించే వరకు దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ దండెంపల్లి రవీందర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కల రవికుమార్, నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కత్తుల పద్మ చిక్కుల రాములు పాలడుగు వెంకటేశం కాటేపల్లి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి : సీపీఎం

నల్లగొండ,జూలై 26 (వార్త వేదిక సూర్య): లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సుందరయ్య భవన్లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధనా కమిటీ సమావేశం కన్వీనర్ అవుట రవీందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017 లో నల్గొండ పట్టణంలో 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది నిర్మాణాలు పూర్తయి మౌలిక సదుపాయాల లేకుండా వదిలేసిన సందర్భంలో సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిన సందర్భంలో 2023 జూలైలో పట్టణంలో 3,000 మంది ఇల్లు లేని పేదలను విచారణ చేసి అర్హుల జాబితా రూపొందించడం జరిగింది అని అన్నారు అందులో నుండి లాటరీ ద్వారా 552 మందిని లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఇల్లు స్వాధీన పరచకుండా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది అని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన తర్వాత తిరిగి సిపిఎం ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీన పరచాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని పోరాట కమిటీ రూపొందించి తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ వినతి పత్రాలు ధర్నాలు నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా అధికారులు అధికార పార్టీ నాయకులు లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకే ఇస్తామని అధికారికంగా ప్రకటనలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కోసం మూడు కోట్లు కేటాయించి పనులు నడుస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ, లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్




ఆర్డర్స్ ఇవ్వాలని జూలై 30న తహసిల్దార్ ఆర్డీవోలకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆగస్టు 4న జిల్లా కలెక్టరేట్ ముందు లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ధర్నా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని తెలిపారు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సాధనా కమిటీ సభ్యులు గంజి రాజేష్ కీసరి ప్రశాంతి సిరాజుద్దీన్ విజయలక్ష్మి విశాలాక్షి గౌసియా రవీంద్ర చారి వెంకటమ్మ అండేకర్ రజిత పగిళ్ల జయమ్మ పాలకూరి వెంకన్న జహంగీర్, లియాకత అలి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

నల్లగొండ,జూలై 26 (వార్త వేదిక సూర్య): దేశ సేవలో ఉంటూ వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు అండగా ఉండడానికి దాతలు ముందుకు రావాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంధి పాపిరెడ్డి,కోశాధికారి భాస్కర్ రెడ్డి కోరారు.అమర జవాన్ల కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి నిర్వహించే కార్యక్రమా లకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ పట్టణం పానగల్ రోడ్డులోని జిల్లా సైనిక సంక్షేమ సంఘం భవనంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు.కార్గిల్ యుద్ధంలో మృతి చెందిన అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన లాన్స్ నాయక్ గోపయ్య చారి,మిట్ట శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.యోగ సింధుర్ ఫౌండేషన్ సహకారంతో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి,భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.క్యాంటీన్ ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇ సి హెచ్ మరియు క్యాంటీన్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.మాజీ సైనికులు,అమర జవాన్ల సంక్షేమం కోసం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సైన్యంలో చేరాలన్న ఆసక్తి యువతలో కలుగుతుందన్నారు. సైనికుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు సేవాభావంతో ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యోగ సింధు ఫౌండర్ యోగ నారాయణ, ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివ




దుర్గాప్రసాద్, ఏడిఈ కట్కూరి శ్రీనివాస రెడ్డి, రామారావు, యోగా గురువు చంద్రశేఖర్, డాక్టర్ ప్రజా స్వాతి, డాక్టర్ చంద్రశేఖర్, సైనికుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొల్లోజు వెంకటాచారి, జి సత్యనారాయణ రెడ్డి, చంద్రయ్య, రాములు, లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, కేశవులు, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# కుమ్మర్ల తొలి బోనం జాతరను జయప్రదం చేయండి

**- ఏరుకొండ రాము**

దేవరకొండ, జూలై 26 (వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతర కమిటీ అధ్యక్షురాలు ఏడుకొండల సత్యవతి వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించే కుమ్మర్ల బోనాల జాతరను జయప్రదం చేయాలని కుమ్మర శాలి వాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము కోరారు. ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో ఈ బోనాల కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

కొండమల్లేపల్లి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న కుమ్మర్లు ఈ బోనాల కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రామాలలో అతి పవిత్రంగా నిర్వహించే బోనాల కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదట కుమ్మర్లచే ప్రారంభించబడు తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించుకునే పండుగను జిల్లా స్థాయిలో ఈసారి నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.

కుమ్మరులంతా ఐక్యతతో బోనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**తుర్కపల్లి, జూలై 26 (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శనివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గ్రామ దేవతల పండుగల్లో భాగంగా మొట్టమొదట పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున డప్పు, వాయిద్యాలతో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం లో బోనాల పండుగను నిర్వహిస్తారు. అనంతరం ఆదివారం రోజున గ్రామంలోని అన్ని కులస్తుల వారు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్, జూలై 26 (వార్త వేదిక సూర్య):** వలిగొండలో ఈనెల 29వ తేదీన నిర్వహించే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం



చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు పిల్లి శంకర్, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు

**చౌటుప్పల్, జూలై 26 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ బాలికలు, బాలుర గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ, మైనార్టీ స్కూళ్లలో వర్షాకాలంలో వచ్చే సీజ



నల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరాలలో డాక్టర్ సంపత్, డాక్టర్ జయంత్, డాక్టర్ నరేష్, డాక్టర్ శివకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని

**- ఎస్సై తక్యుద్దీన్**

**తుర్కపల్లి, జూలై 26 (వార్త వేదిక సూర్య):**
యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకులకు యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, చైన్స్ స్నాచింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిం



చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ అనేది చాలా కీలకమైన దశ అని, ఈ దిశలో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా శ్రద్ధగా చదువుపై ఫోకస్ చేయాలని అన్నారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్ వాటిపై విద్యార్థులు చిన్నప్పటి నుండే అవగాహన కలిగించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రవి నాయక్, శ్రీనివాస్ ,యువకులు పాల్గొన్నారు.





## చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

# ఇద్దరు ఏపీ ఇంటెలిజెన్స్ డిఎస్పీలు దుర్మరణం

- **అడిషనల్ ఎస్పీకి, కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**
- **ముందు వాహనాన్ని తప్పించుకోబోయి అదుపుతప్పి ఎదురుగా వచ్చే లారీని ఢీకొనడంతో ప్రమాదం**
- **సంఘటన స్థలాన్ని సందర్శించిన రాచకొండ సి.పి.సుధీర్ బాబు**

**చౌటుప్పల్, జూలై 26 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ సమీపంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా అడిషనల్ ఎస్పీ కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం ఏపీ ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగంలో పని చేస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డీఎస్పీలు మేక చక్రధర్ రావు (56), జెల్లు శాంతారావు (55)లు కలిసి కేసు పరిశోధనలో భాగంగా శుక్రవారం రాత్రి స్కార్పియో వాహనంలో విజయవాడ నుండి హైదరాబాద్ కు బయలుదేరారు.

శనివారం తెల్లవారుజామున చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజీ వద్దకు చేరుకోగానే అనుకోకుండా ముందు వెళ్తున్న లారీనీ సడన్‌గా ఆపడంతో కారు వేగాన్ని నియంత్రించడంలో భాగంగా కారు డ్రైవర్ నర్సింగ్ రావు సడన్‌గా బ్రేక్ వేయడంతో స్కార్పియో కారు అదుపుతప్పి కుడి వైపు ఉన్న డివైడర్ ను దాటి హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న సిమెంట్ లారీని ముందు నుండి బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా కారు ముందు భాగంలో కూర్చున్న అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కారు డ్రైవర్ నర్సింగ్ రావు, వెనుక సీట్లలో కూర్చున్న డీఎస్పీలు చక్రధర్ రావు, శాంతారావు లు తీవ్రంగా గాయపడగా అందులో బలమైన గాయాలు తగిలిన డీఎస్పీలు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు కు చెందిన మేక చక్రధర్ రావు (56), శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలం, డోల గ్రామానికి జెల్లు శాంతారావు (55) లు అక్కడికక్కడే మరణించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఏసీబీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్‌తో పాటు పలువురు ఎస్సైలు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్త స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయపడిన అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కారు డ్రైవర్ నర్సింగరావులను పెరుగైన వైద్యం కోసం





హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదం వల్ల నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ప్రమాదం విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులకు సమాచారం ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన డీఎస్పీలు మేక చక్రధర్ రావు కు భార్య, ఇద్దరు కుమార్తెలు, జెల్లు శాంతారావు కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

### ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు డిఎస్పీలు మరణించిన సంఘటన స్థలాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. స్థానిక ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డిని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వర్షాకాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఉందని, పోలీసులు కూడ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపి వెంట యాదాద్రి భువనగిరి డిసిపి అక్షాంష్ యాదవ్, రోడ్డు సేఫ్టీ డిసిపి మనోహర్, స్థానిక ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితరులు ఉన్నారు.

### చౌటుప్పల్ ఆసుపత్రిని సందర్శించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఎస్పి హఫీజ్

విజయవాడ నుండి కేసు పరిశోధనలో భాగంగా హైదరాబాద్ కు వెళుతున్న స్కార్పియో వాహనం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా అడిషనల్ ఎస్పీ తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న ఏపీ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఎస్పీ హఫీజ్ అహ్మద్ శనివారం మధ్యాహ్నం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రి మార్చ్యురిలో ఉన్న డిఎస్పిల మృతదేహాలను పరిశీలించారు. మృతి చెందిన ఇద్దరు డిఎస్పిల కుటుంబ సభ్యులను ఓదార్చి ఘటన వివరాలు వెల్లడించారు.

### డీఎస్పీల మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగింత

చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు డిఎస్పీల మృతదేహాలకు చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఏసిపి మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

## మొక్కలు పెంచడంతో పచ్చదనం మరియు ఆక్సిజన్ పొందవచ్చు

**- మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి**

**చౌటుప్పల్, జూలై 26 (వార్త వేదిక సూర్య):**
మొక్కలు పెంచడంతో పచ్చదనం మరియు ఆక్సిజన్ పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటరామిరెడ్డి అన్నారు వన మహోత్సవంలో భాగంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 2,వ వార్డు తాళ్ళసింగారం, ముత్యాలమ్మ గుడి దగ్గర మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు ప్రాథమిక పాఠశాల నుండి అమ్మ నాన్న ఆశ్రమం కు వెళ్ళే మార్గంలో 1 కిలోమీటరు మేర మొక్కలు నాటాల్సిందిగా ఆదేశించి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు మొక్కలు పెరిగి పెద్దగా కావడానికి గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. పాఠశాల విద్యార్థులకు మొక్కలు నాటి పరిశుభ్రతను కాపాడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన ఇళ్లల్లో మొక్కలు



పెంచాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, నాయకులు సుర్వి నరసింహ బత్తుల ఆంజనేయులు, దొనకొండ కృష్ణ దొనకొండ నరసింహ , ఎస్సై హనుమాన్ ప్రసాద్, ఈ ఈ రేణు కుమార్, వార్డు సలీం, బీసీ వెంకటేశ్ , జవాన్ అంజయ్య, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



## రాష్ట్ర అసెంబ్లీ స్థానిక సంస్థల రిజర్వేషన్ల తీర్మానాన్ని

# కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆమోదించాలి

**- ఎస్ వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**

**చౌటుప్పల్, జూలై 26 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసినటువంటి రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తక్షణం ఆమోదించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజు సామాజిక న్యాయం గురించి మాటలు చెప్పే బిజెపి నాయకులు స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఎందుకు మాట్లాడడం లేదని దీనిపై మోసపూరితంగా వ్యవహరించడం ఏంటని వారు అన్నారు. శాసనసభ చేసిన తీర్మానాన్ని ఆమోదం తేల్పాల్సిన గవర్నర్ పరిశీలనకు పంపడం అవకాశవాదంలో భాగమే అని వారు అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కొత్త రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత



కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్ మరియు బిజెపి మంత్రుల మీద ఉందని వారు అన్నారు. అదేవిధంగా బీహార్ ఎన్నికల్లో తొత్తడం చేసి గెలుపొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఎన్నికల కమిషన్ పూర్తిగా బిజెపి జేబు సంస్థగా పనిచేస్తుందని వారు విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉన్న 52 లక్షల మందికి ఓటు హక్కు లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నం తక్షణం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదే కాకుండా రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎలుకలు కరిచి ఆసుపత్రిపాలయ్యారని హుజురాబాద్ గురుకుల పాఠశాలలో జరిగిన దుర్ఘటన బాధాకరమని వారు అన్నారు. ఈ మధ్యకాలంలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయని గురుకుల పాఠశాలలో ఉన్న పరిస్థితులను తక్షణం రాష్ట్ర ప్రభుత్వం మెరుగుపరిచి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా వైద్యాధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పద్ధతులు చెప్పాలని, అన్ని రకాల వైద్య సేవలు జిల్లా కేంద్రం ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జలెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**తుర్కపల్లి, జూలై 26 (వార్త వేదిక సూర్య):**
ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని మూల స్వరూప, కోట మల్లమ్మ ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, బిస్మెట్ లెవెల్ వరకు రాగానే లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు గాను 11 ఇండ్లు బిస్మిట్ లెవెల్ వరకు పూర్తయినట్టు తెలిపారు. మిగతా ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ఉద్యోగుల మరియు ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

TUTF రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు

**సికింద్రాబాద్, జూలై 26(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గేజిటెడ్ ఆఫీసర్, పెన్షనర్స్ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుచున్న ఉద్యమ కార్యాచరణ మీటింగ్‌లో పాల్గొని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, TGEJAC జాయింట్ సెక్రటరీ రామినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం, తనే ఒప్పుకున్న విధంగా ప్రతి నెల 700 కోట్ల రూపాయలను విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మెడికల్ రీయింబర్స్మెంట్ మీద వేసిన సీలింగ్‌ను వెంటనే ఎత్తివేసి మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల అకౌంట్ లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని 50 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ ఆఫీసర్, పెన్షనర్స్ మరియు కార్మిక సంఘాల పిలుపు ఇచ్చిన అన్ని స్థాయిలలో ఉన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాథమిక సభ్యులు, నాయకులు ఉపాధ్యాయులు పాల్గొంటారని హామీ ఇచ్చారు.

## రామాలయానికి సంగీత వాయిద్యాలు బహుకరణ

**సంగారెడ్డి, జూలై 26(వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని కోదండ రామాలయానికి గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి భజన సంగీత వాయిద్యాలను విరాళంగా అందజేశారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజులపాటు ఆలయంలో జరిగే భజన కార్యక్రమాలకు 35 వేల రూపాయల విలువగల హార్మోని, తబలా, తాళాల సంగీత పరికరాలను జిన్నారం గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజు, సారా బాబూలాల్, ఇంద్రసేనారెడ్డి, భోజిరెడ్డి, నీలం నర్సింలు విరాళంగా అందజేశారు. భజన కార్యక్రమాలకు సంగీత పరికరాలను అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.




## మున్సిపల్ కాలనీలో ఘనంగా బోడ్రాయి పండుగ వేడుకలు

**ఎల్ బి నగర్, జూలై 26(వార్త వేదిక సూర్య)**

చైతన్యపురి డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీ నందు జరిగిన బొడ్రాయి పండుగ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్ర



మంలో యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మరియు మున్సిపల్ కాలనీ అధ్యక్షులు శ్రీహరి, పురుషోత్తం, కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో దీర్ఘకాలిక వరద నీటి సమస్యకు చెక్

బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం రూ.4.69 కోట్ల నిధులు మంజూరు చేయించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్

డివిజన్‌లో అభివృద్ధి పనులకు మొత్తం రూ.5.12 కోట్లు మంజూరు

**ఎల్ బి నగర్, జూలై 26(వార్త వేదిక సూర్య):** చంపాపేట డివిజన్‌లో ఉదయ్ నగర్, పద్మా నగర్ కాలనీలలో వరద నీటి నాలా నిర్మాణ పనుల కోసం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జీహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు చేయించారు.



ఫిబ్రవరి 12న జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారితో కలిసి మధుయాష్కీ గౌడ్ పద్మా నగర్ కాలనీ, ఉదయ్ నగర్ కాలనీలలో పర్యటించారు.

వరద నీటి సమస్య పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ .4.69 కోట్ల నిధులు మంజూరు చేయించారు.

ఏ నాయకుడు పట్టించుకోకపోవడంతో చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడిన ఆ కాలనీల ప్రజలకు మధుయాష్కీ నిధులు చేయించడంతో సమస్యకు విముక్తి లభించనుంది. అదేవిధంగా బైరామల్ గూడ టెంపుల్ వద్ద వరద నీటి కాలువ నిర్మాణానికి రూ.23 లక్షలు, బైరామాలు కూడా సీతారాం నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి 19. 80 లక్షలు మంజూరు చేయించారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**తుర్కపల్లి, జూలై 26 (వార్త వేదిక సూర్య):** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్ తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు



## అప్పా చెరువు, మామిడికుంట చెరువుల ఆక్రమణపై బీజేపీ ఆందోళన



సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మైలర్‌దేవపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జులై 26 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్‌దేవపల్లి డివిజన్ పరిధిలోని గగన్‌పహాడ్ గ్రామంలో ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన అప్పా చెరువు మరియు మామిడికుంట చెరువులు ఇటీవల వేగంగా ఆక్రమించబడుతున్నట్లు బీజేపీ నేత సురెడ్డి వినయ్ రెడ్డి ఆరోపించారు. చెరువుల అసలైన పరిమాణం తగ్గిపోతూ, స్థానిక



వ్యాపారవేత్తల అక్రమ నిర్మాణాలకు బలైపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు 40.13 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అప్పా చెరువు ప్రస్తుతం 20 ఎకరాలకు కూడా తగ్గిపోయిందని తెలిపారు. సర్వే నంబర్లు 176, 178, 89, 90లలో విస్తరించి



ఉన్న ఈ చెరువులో వ్యాపారవేత్త హంసరాజ్ అక్రమంగా గోడ నిర్మించాడని, ఇది పర్యావరణ చట్టాలకు వ్యతిరేకమని విమర్శించారు. అలాగే, 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మామిడికుంట చెరువు కూడా సర్వే నంబర్లు 241, 242, 243, 245, 247 & 248ల పరిధిలో స్థానిక కబ్జాదారుల చేతిలో నాశనమవుతోందని వివరించారు. చెరువులను పూడ్చి అక్కడ నిర్మాణాలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.



ఈ అక్రమాల వల్ల భూగర్భ జలాల రీఛార్జ్ కష్టమవుతోందని, వేసవిలో తాగునీటి ఎద్దడి, వర్షాకాలంలో వరద ముప్పు పెరుగుతుందని నిపుణుల అభిప్రాయాలను కూడా వినయ్ రెడ్డి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సురెడ్డి వినయ్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా: చెరువుల అసలు ఫుల్ ట్యాంక్ లెవల్స్‌ను గుర్తించి అధికారికంగా నమోదు చేయాలి. ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. జి ఒ 111 వంటి పర్యావరణ మార్గదర్శకాలను అమలు చేసి, చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి.

మన సహజ జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అక్రమార్కుల చేతుల్లో చెరువులు అంతరించి పోకుండా ప్రభుత్వం తక్షణమే మేల్కొని, కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో భవిష్యత్తు తరాలకు తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఎదురవుతాయి అని హెచ్చరించారు.

ఈ సమస్యపై బీజేపీ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు మొదలుపెట్టాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జూలై 26 (వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టని వారు త్వరగా ప్రారంభించేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం రోజు వలిగొండ మండలము గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన డేటా ఎంట్రీల పై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ఇంకా మొదలు పెట్టని వారు త్వరగా బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు జమవుతాయని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారుల దగ్గర డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంటి నిర్మాణ పనులకు అవసరమైన మెటీరియల్ తక్కువ ధరకు ఇచ్చేందుకు ప్రతి మండలంలో షాపుల యాజమాన్యులు, మేస్త్రీలు తక్కువ ధరకు ఇల్లు కట్టేందుకు మండలాల్లో కమిటీలు వేశామని లబ్ధిదారులకు తెలియజేసి ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు.



తదుపరి ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాగిన్‌లో ఆన్లైన్ డేటాఎంట్రీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా ఆన్లైన్ ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివాస్

**కోరుట్ల, జూలై 26(వార్త వేదిక సూర్య):** భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి, మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టి 1999 జూలై 26న ఆపరేషన్ విజయ్ దిగ్విజయంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి అర్పించి వారి ధైర్యం, సాహసం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది అని వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాభి వందనాలు తెలిపారు,

శనివారం రోజున బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దీవస్ సందర్భంగా అమరులైన వీర జవాన్లకు కొవ్వతులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధవేణి మహేష్ ,ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఎ.ర్ర రాజేందర్, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్ ,పెండెం గణేష్ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు ఉరుమాండ్ల బ్రహ్మం, కముటం ఉదయ్ ,ఆది పల్లి మహేష్ గౌడ్ తోట రాజేశం, ముల్క ఆంజనేయులు,కిషన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శులు మ్యకల గణేష్ ,చేట్టిపల్లి ఓం ప్రకాష్ బీజేవైఎం నాయకులు అందుర్తి రమేష్, పంబాల అజయ్, సంకు రమేష్ కర్ణాకర్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పథకాలు ప్రజలకు మంచిది కాదు

నిబద్ధతతో పని చేస్తే పదవులు అవే వస్తాయి

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జూలై 26 (వార్త వేదిక సూర్య):** ఉచిత పథకాలు ప్రజలకు మంచిది కాదని. అందుకే తన ఆత్మకథ పుస్తకాలను ఉచితంగా ఇవ్వడం లేదని హర్యానా మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయన పార్టీ సీనియర్ నాయకుడు పోతంశెట్టి రవీందర్ ఇంట్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తన పుస్తకం ద్వారా కొంతమంది అయినా ప్రేరణ పొందాలని. ఎంతోమంది ఆత్మీయులు, అభిమానులు, స్నేహితులు ఉన్నా అందరి పేర్లను తన పుస్తకంలో రాయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. నిబద్ధతతో పనిచేస్తే పదవులు అవే వస్తాయి రాలేదని నిరాశ నిష్పృహాలకు గురికా వద్దన్నారు.





అనంతరం ఆత్మకథ పుస్తకాలను ముఖ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, గూడూరు నారాయణరెడ్డి, నర్ల నర్సింగ్ రావు, వేముల అశోక్, పడాల శ్రీనివాస్, చందుపట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన అంబేద్కర్ నగర్ బస్తీ వాసులు

**సికింద్రాబాద్, జూలై 26(వార్త వేదిక సూర్య):** అంబేద్కర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో విద్యుత్ శాఖ వారు అనివార్య కారణాలతో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగింది. దీనితో పాటుగా కమ్యూనిటీ హాల్ లో ఉన్న బస్తీ దవాఖానకు కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బస్తీ దవాఖానకు వచ్చే బస్తీ వాసులతో పాటుగా వైద్యులు మరియు వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ సమస్య తీవ్రతను చూసి అంబేద్కర్ నగర్ బస్తీ వాసులము అందరము కలిసి శనివారం సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసి వారితో సమస్యను విన్నవించుకోవడం జరిగింది.

ఈ సమస్యపై కార్పొరేటర్ గారు సానుకూలంగా స్పందించి తక్షణమే విద్యుత్ శాఖ అధికారి ఏఈతో తక్షణమే మాట్లాడడం జరిగింది. దీనితో విద్యుత్ శాఖ ఏఈ గారు సానుకూలంగా స్పందించి అంబేద్కర్ నగర్ బస్తీ కమ్యూనిటీ హాల్‌కి మరియు బస్తీ దవాఖానాకి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



ఈ సమస్యను బస్తీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**